RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in








సంపుటి -13 సంచిక - 413 | 01 బుధవారం జూలై 2026. | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--


### వికసిత భారత్ లక్ష్య సాధనలో

# యువతదే కీలక పాత్ర

## : విశాఖలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడంలో దేశ యువతదే కీలక పాత్ర అని... విద్య, సాధికారతే వారి ప్రధాన ఆయుధాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే మన గిరిజన సంస్కృతి, వారసత్వానికి పునరుజ్జీవం తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు. మంగళవారం నాడు విశాఖలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం (సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) తొలి స్నాతకోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. పట్టాలు, పతకాలు అందుకున్న విద్యార్థులకు, వారికి మార్గనిర్దేశం చేసిన అధ్యాపకులకు, ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ యూనివర్సిటీలో పట్టాలు పొందిన విద్యార్థులలో దాదాపు 40 శాతం మంది, స్వర్ణ పతకాలు సాధించిన వారిలో 70 శాతం మంది అమ్మాయిలే కావడం పట్ల ఆమె ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేశారు. ఇది మహిళా సాధికారతకు, లింగ సమానత్వం పట్ల సంస్థకున్న నిబద్ధతకు నిదర్శనమని ప్రశంసించారు. గిరిజన విశ్వవిద్యాలయాలపై ప్రత్యేక బాధ్యతలు ఉన్నాయని రాష్ట్రపతి గుర్తుచేశారు. ఈ సంస్థలు కేవలం విద్యా కేంద్రాలుగా మిగిలిపోకుండా, గిరిజన సమాజంలో ఆత్మవిశ్వాసం, నాయకత్వం, విధాన రూపకల్పనకు కేంద్రాలుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి, వనాధికారాల కోసం క్షేత్రస్థాయిలో పనిచేయాల్సిన బాధ్యత ఇలాంటి సంస్థలపై ఉందని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో ఈ విశ్వవిద్యాలయం గిరిజన యువత సర్వతోముఖాభివృద్ధికే కాకుండా, ఈ ప్రాంత సమగ్ర వికాసానికి కూడా గణనీయమైన కృషి చేస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. ప్రియమైన విద్యార్థులారా, ఈ స్నాతకోత్సవం మీ జీవితంలో ఒక ముఖ్యమైన ఘట్టం. ఇది సంతోషించుకునే రోజే అయినా, భవిష్యత్తుపై సంకల్పం తీసుకోవడానికి కూడా ప్రేరణనిస్తుంది. వేగంగా మారుతున్న ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే యువత నూతన నైపుణ్యాలను నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలని సూచించారు. పుస్తక పరిజ్ఞానంతో పాటు, మీ పరిసరాల నుంచి నేర్చుకుంటూ, ఆచరణాత్మక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆమె విద్యార్థులకు హితవు పలికారు. తమ సంస్కృతి, సంప్రదాయాలతో అనుబంధం కొనసాగిస్తూనే దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాలని అన్నారు. అటవీ ఉత్పత్తులు, హస్తకళలు, చిరుధాన్యాలు, ఔషధ మొక్కలు, ఎకో-టూరిజం, స్థానిక నైపుణ్యాలను ప్రోత్సహించేలా గిరిజన విశ్వవిద్యాలయాల్లో నూతన ఆవిష్కరణలు జరగాలని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ దిశగా



ఉత్తరాంధ్ర గిరిజన తెగల సాధికారత కోసం ఈ వర్సిటీ 'సైన్స్ అండ్ టెక్నాలజీ హబ్'ను నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. గిరిజన సంక్షేమం, ప్రజారోగ్యం, వాతావరణ మార్పులు, ఆహార భద్రత, ఇంధన పరిరక్షణ వంటి అంశాలపై ఈ విశ్వవిద్యాలయం దృష్టి సారించిందని తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. సమ సమాజంతో కూడిన వికసిత భారత్ నిర్మాణంలో ఈ అంశాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆమె పేర్కొన్నారు.



## హైదరాబాద్‌లో ఎయిర్‌టెల్ విస్తరించండి..

### సునీల్ మిట్టల్‌కు సీఎం రేవంత్ ఆహ్వానం

తెలంగాణలో డిజిటల్ రంగంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని భారతి ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ భారతి మిట్టల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకొని ఎయిర్‌టెల్ డిజిటల్, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ, కృత్రిమ మేధ రంగాల్లో కార్యకలాపాలను విస్తరించాలని సూచించారు.

ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధీ పెవిలియన్‌లో రేవంత్ రెడ్డిని మంగళవారం సునీల్ భారతి మిట్టల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పెట్టుబడులకు అనుకూలంగా తీసుకొచ్చిన సంస్కరణలపై సీఎం వివరించారు.

రాష్ట్రం పెట్టుబడులకు అత్యంత అనుకూల గమ్యస్థానంగా మారుతోందని పేర్కొన్న సీఎం విద్యా రంగంలో చేపడుతున్న మార్పులను కూడా వివరించారు. ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణతో పాటు విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం తీసుకుంటున్న చర్యలను వివరించారు. పారిశ్రామిక రంగ అవసరాలకు తగ్గట్టుగా యువతకు నైపుణ్యాలు అందించేందుకు ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి కూడా సునీల్ మిట్టల్‌కు వివరించారు. అలాగే ఐటీఐలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా (ఏటీసీలు) మారుస్తున్నట్లు తెలిపారు.

పాలిటెక్నిక్ కళాశాలలను కూడా ఆధునికీకరిస్తున్నామని, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో యువతను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో సాంకేతిక రంగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ఎయిర్‌టెల్ కూడా తన కార్యకలాపాలను మరింత విస్తరించాలని కోరారు.


## హైదరాబాద్‌లో ఎయిర్‌టెల్ విస్తరించండి..

### సునీల్ మిట్టల్‌కు సీఎం రేవంత్ ఆహ్వానం





తెలంగాణలో డిజిటల్ రంగంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని భారతి ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ భారతి మిట్టల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకొని ఎయిర్‌టెల్ డిజిటల్, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ, కృత్రిమ మేధ రంగాల్లో కార్యకలాపాలను విస్తరించాలని సూచించారు.

ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధీ పెవిలియన్‌లో రేవంత్ రెడ్డిని మంగళవారం సునీల్ భారతి మిట్టల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, పెట్టుబడులకు అనుకూలంగా తీసుకొచ్చిన సంస్కరణలపై సీఎం వివరించారు. రాష్ట్రం పెట్టుబడులకు అత్యంత అనుకూల గమ్యస్థానంగా మారుతోందని పేర్కొన్న సీఎం విద్యా రంగంలో చేపడుతున్న మార్పులను కూడా వివరించారు. ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణతో పాటు విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం తీసుకుంటున్న చర్యలను వివరించారు.


పారిశ్రామిక రంగ అవసరాలకు తగ్గట్టుగా యువతకు నైపుణ్యాలు అందించేందుకు ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి కూడా సునీల్ మిట్టల్‌కు వివరించారు. అలాగే ఐటీఐలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా (ఏటీసీలు) మారుస్తున్నట్లు తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాలలను కూడా ఆధునికీకరిస్తున్నామని, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో యువతను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో సాంకేతిక రంగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ఎయిర్‌టెల్ కూడా తన కార్యకలాపాలను మరింత విస్తరించాలని కోరారు.


# రైతు భరోసా నిధుల విడుదలకు శ్రీకారం..

### రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబాటు: సీఎం రేవంత్ రెడ్డి

### వ్యవసాయానికి భారీ మద్దతు.. రైతుల ఖాతాల్లో కొత్త విడత పెట్టుబడి సాయం జమ




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 30:-
రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని అమలు చేస్తున్న కార్యక్రమాల్లో భాగంగా రైతు భరోసా పథకం నిధుల కొత్త విడతను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి గచ్చిబౌలిలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధుల జమ ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైంది.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, గత 30 నెలల్లో వ్యవసాయం, సాగునీరు, ఉచిత విద్యుత్, పెట్టుబడి సాయం, పంటల కొనుగోళ్లు, రైతు బీమా వంటి పథకాల అమలుకు సుమారు రూ.1.75 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. రైతులపై రుణభారం తగ్గించే లక్ష్యంతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేసి లక్షలాది మంది రైతులకు ప్రయోజనం చేకూర్చినట్లు పేర్కొన్నారు. రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని పెంచడంతో పాటు తాజా విడతలో మరో రూ.9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని చెప్పారు. 24 గంటల ఉచిత విద్యుత్, నాణ్యమైన విత్తనాలు, మార్కెటింగ్ సదుపాయాలు, సాగునీటి అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూభారతి వ్యవస్థను ప్రవేశపెట్టి పారదర్శక సేవలు అందిస్తున్నామని వివరించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తోందని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతుల ఆదాయం పెంచే దిశగా పలు సంస్కరణలు చేపడుతున్నామని పేర్కొనగా, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సాగునీటి వనరుల బలోపేతంతో వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధుల కోర్టులో బండి సంజయ్ కి ఊరట



హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో నమోదైన ఒక పాత కేసులో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు నుంచి పెద్ద ఊరట లభించింది. సుదీర్ఘ విచారణ అనంతరం ఆయనపై నమోదైన కేసును న్యాయస్థానం పూర్తిగా కొట్టివేసింది.

అసలు విషయానికి వస్తే... హుజూరాబాద్ ఉప ఎన్నిక ప్రచార సమయంలో అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీపై బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు చేశారు. అధికార పార్టీ ఓటుకు ఏకంగా రూ.25 వేల వరకు పంచుతోందని, అందులో ఓటర్లకు కేవలం రూ.5 వేలు ఇచ్చి మిగిలిన మొత్తాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలే నొక్కేస్తున్నారంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఈ విమర్శలపై అప్పట్లో తీవ్ర రాజకీయ దుమారం రేగింది. ఈ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకున్న హుజూరాబాద్ పోలీసులు.. బండి సంజయ్‌పై పలు కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. అయితే, తాజాగా ఈ వ్యవహారాన్ని పరిశీలించిన ప్రత్యేక కోర్టు.. ఆయనపై మోపిన ఆరోపణలకు సరైన ఆధారాలు లేవని స్పష్టం చేస్తూ కేసును కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



## నందివనపర్తి అభివృద్ధిపై ఎమ్మెల్యే మల్ రెడ్డి హామీ.. తెలంగాణ పబ్లిక్ స్కూల్‌కు గ్రీన్ సిగ్నల్

## గ్రామ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ.. నందివనపర్తిలో అభివృద్ధి పనులకు వేగం





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 30:-
రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టీపీఎస్) ఏర్పాటు కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హామీ ఇచ్చారు. రాబోయే విద్యా సంవత్సరానంతరం ఈ అంశానికి ప్రాధాన్యత ఇచ్చి ముందుకు తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు.

నందివనపర్తి గ్రామ సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యాచారం మండల నాయకులు కలిసి ఎమ్మెల్యేను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రస్తుతం పాఠశాల పరిస్థితులపై అధికారుల నుంచి వివరాలు సేకరించారు. రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన విద్యను గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను విస్తరిస్తోందని, ఆ దిశగా నందివనపర్తిని కూడా పరిశీలిస్తామని తెలిపారు. ఇప్పటికే విజయవంతంగా కొనసాగుతున్న నమూనాను అనుసరిస్తూ మరిన్ని ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసే ప్రయత్నాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఆయన సంబంధిత అధికారులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి తగిన ఆదేశాలు జారీ చేశారు.

గ్రామంలో మట్టి రహదారులు లేకుండా శాశ్వత రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు. అవసరమైతే అదనపు నిధులు కూడా మంజూరు చేసి అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

లైబ్రరీ భవనం నిర్మాణంలో జాప్యం జరుగుతున్న విషయంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పనులను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

గ్రామాల అభివృద్ధి విషయంలో రాజకీయ భేదాలకు తావులేదని, ప్రజల అవసరాలే తనకు ముఖ్యమని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.

ప్రతి గ్రామం సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ఇచ్చిన హామీలు, వెంటనే స్పందించిన తీరుపై నందివనపర్తి గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేస్తూ ఆయనకు ఘనంగా సన్మానం నిర్వహించారు.

## తుమ్మలూర్ గ్రామంలో (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) కార్యక్రమం ప్రారంభం



హైదరాబాద్ స్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూన్ 30 ఈరోజు తుమ్మలూర్ గ్రామంలో (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణ యాదవ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, బూత్ లెవల్ అధికారులు (బీూలు), ప్రజాప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను పరిశీలించుకొని, కొత్త ఓటరు నమోదు, పేరు సవరణ, చిరునామా మార్పు తదితర సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది.

ఇట్లు
తుమ్మటి అండాలు కృష్ణ యాదవ్
సర్పంచ్
తుమ్మలూర్ గ్రామ పంచాయతీ

## సాహెబ్‌నగర్ జెడ్పీహెచ్ఎస్‌లో ఆధునిక ల్యాబ్‌ల ఆవిష్కరణ







హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 30:-
రంగారెడ్డి జిల్లా: హయత్‌నగర్ మండలంలోని సాహెబ్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రయోగాత్మక అభ్యాసాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక సైన్స్, నైపుణ్య శిక్షణ ప్రయోగశాలలను రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డా. ఈ. నవీన్ నికోలస్, ఐఏఎస్. ప్రారంభించారు.

ఈ కేంద్రంలో భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, దుస్తుల తయారీ, ఆహార తయారీ మరియు ఆతిథ్య సేవలకు సంబంధించిన ప్రత్యేక ప్రయోగశాలలను అందుబాటులోకి తీసుకువచ్చారు. వీటి ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు ప్రాక్టికల్ పరిజ్ఞానం, ఉపాధి దిశగా ఉపయోగపడే నైపుణ్యాలు అందించాలనే లక్ష్యంతో ఈ ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

ప్రారంభ కార్యక్రమం అనంతరం డైరెక్టర్ అన్ని ల్యాబ్‌లను పరిశీలించి విద్యార్థులు నిర్వహించిన ప్రయోగాలను ఆసక్తిగా గమనించారు.

వారి ప్రతిభను అభినందిస్తూ ఇలాంటి వసతులు విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకతను మరింత పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్టు పనులు సంబంధిత ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణలో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తయ్యాయని తెలిపారు. పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించిన ఆయన, ఈ విద్యాసంస్థ ఇతర ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శంగా నిలిచే అవకాశముందని అన్నారు.

కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక విద్యా వసతుల విస్తరణతో పాటు నాణ్యమైన విద్యను ప్రతి విద్యార్థికి చేరవేయడానికి ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతోందని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు.

## ఎస్‌హెచ్ఓ మహేందర్ రెడ్డి సూచనలతో ఆలయ భద్రతకు నూతన చర్యలు

### సీసీ కెమెరాల ఏర్పాటుకు శ్రీశైలం గౌడ్ రూ. లక్ష సాయం




హైదరాబాద్ ఏస్టేట్ ప్రతినిధి జూన్ 30:-
ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంలోని పురాతన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ భద్రతను మరింత పటిష్టం చేసేందుకు కీలక చర్యలు ప్రారంభమయ్యాయి. ఇటీవల ఆలయంలో చోటుచేసుకున్న భద్రతా సమస్యలు, హుండీలపై దుండగుల దాడులు, వంటి ఘటనల నేపథ్యంలో ఇబ్రహీంపట్నం ఎస్‌హెచ్ఓ మహేందర్ రెడ్డి ఆలయ ప్రాంగణంలో ఆధునిక సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సూచనలను స్వాగతించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తాళ్ల శ్రీశైలం గౌడ్, ఆలయ భద్రతకు తన వంతు బాధ్యతగా స్పందిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.1 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ నిధులతో ఆలయంలోని ప్రధాన ప్రవేశ ద్వారాలు, హుండీలు, ప్రాంగణం తదితర కీలక ప్రాంతాల్లో నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా ఆలయంలో జరిగే ప్రతి కదలికపై నిరంతర పర్యవేక్షణ సాధ్యమవుతుందని, ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరిగినా నిందితులను త్వరగా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ఇది ఉపయోగపడుతుందని ఎస్‌హెచ్ఓ మహేందర్ రెడ్డి తెలిపారు. ఆలయ భద్రత విషయంలో ప్రజలు, భక్తులు కూడా అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఈవో మురళీకృష్ణ, శాఖ సిబ్బంది, ఆలయ భక్త బృందం సభ్యులు తాళ్ల శ్రీశైలం గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌హెచ్ఓ మహేందర్ రెడ్డి, ఈవో ప్రవీణ్ కుమార్, క్లర్క్ శేఖర్, జెలమోని రవీందర్ ముదిరాజ్, తాళ్లపల్లి కృష్ణ, సురమోని బాబు, తమ్మల్ల కృష్ణతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు. ఆలయ భద్రత కోసం ప్రజాప్రతినిధులు, పోలీసులు, భక్తులు కలిసి చేపట్టిన ఈ చర్యను స్థానికులు అభినందించారు.

## గంగారం గ్రామంలో అభివృద్ధి పనుల్లో వేగవంతం పెంచిన సర్పంచ్ దేవేందర్ నాయక్

## గత పాలకుల నిర్లక్ష్యం వల్లనే రోడ్ సమస్యలు సర్పంచ్ దేవేందర్ నాయక్



( హైదరాబాద్ స్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూన్ 30:)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామంలో.. మహేశ్వరం నుండి గంగారం గ్రామం వరకు గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో... రోడ్డు వెడల్పు పనులు వేగవంతం చేయడం జరిగింది.. మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి నేతృత్వంలో.. గ్రామాభివృద్ధి జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.. గత పాలకుల నిర్లక్ష్యం వల్లనే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని మహేశ్వరం నుండి గంగారం గ్రామంలోకి వెళ్లాలంటే ముండ్ల చెట్లు మరియు గుంతల రోడ్లు ఉండేవన్నారు ఇప్పుడు గ్రామ ప్రజలు ఎలాంటి సమస్యలు పడకూడదు అనే సంకల్పంతో అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని గ్రామ సర్పంచ్ తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, ఉప సర్పంచ్ మహేందర్ వార్డు మెంబర్స్ ఎం రవి, ఏం దేవా, శ్రీనివాస్, ఏం భాస్కర్, ఎం గణపతి, ఎం రాజా, ఏం విజయ్, వీ రాజేష్ రాజు తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలియజేశారు

## హత్య కేసులో నిందితుడు అరెస్టు




హైదరాబాద్ ఎస్టేట్ జూన్ 30 మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామానికి చెందిన గజ్జి వెంకటేష్ ఏ స్వామి (40) అనే వ్యక్తి హత్యకు గురైన ఘటనకు సంబంధించి పిర్యాదురాలి పిర్యాదు మేరకు రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో హత్య కేసు (క్రైం నెం. 124/2026, సెక్షన్ 103(1), 351(2) దీబీూ) నమోదు చేయడం అయినది. ఈ సంఘటన పై రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ జా (డి.ఐ.జి)ఐపిఎస్, మంచిర్యాల డీసీపీ , ఎగ్గడి భాస్కర్ ఐపీఎస్, బెల్లంపల్లి ఏసీపీ, వి కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు మందమర్రి సిఐ, పి . రమేష్ ఆధ్వర్యం లో, రామకృష్ణాపూర్ ఎస్సై జె శ్రీధర్ మరియు సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి నిందుల కొరకు వెతకగా , నిన్న తేదీ 29.06.2026 సాయంత్రం నిందితుడు ఓడ్డేపల్లి రాజ్‌కుమార్ ఏ కుమార్ శ్రీరామ కాలనీ కమాన్ ముందు, కుర్మపల్లి ఫ్లై ఓవర్ దగ్గర మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేశారు. దర్యాప్తులో భాగంగా నిందితుడిని విచారించగా, గతంలో మృతుడు గజ్జి వెంకటేష్ ఏ స్వామి తన మేనకోడలితో నిందితుడి వివాహం గ్రామ పెద్దల సమక్షంలో ఇష్టం లేకుండా మృతుడు జరిపించిన విషయాన్ని మనసులో పెట్టుకుని అతనిపై కక్ష పెంచుకున్నట్లు వెల్లడించాడు. అదేవిధంగా, ఇటీవల తన మొబైల్ ఫోన్ ధ్వంసమైన విషయమై మృతుని కుటుంబంతో వివాదం ఏర్పడినట్లు తెలిపాడు. తేదీ 28.06.2026 న ఈ వివాదం మరింత తీవ్రరూపం దాల్చగా, రాత్రి సమయంలో బొక్కలగుట్ట గ్రామంలోని చిప్పరి శ్రీనివాస్ ఇంటి సమీపంలో మృతుడితో గొడవపడి, అక్కడ ఉన్న సిమెంట్ రాయితో దాడి చేసినట్లు విచారణలో వెల్లడించాడు. ఈ దాడిలో మృతుడు తీవ్ర గాయాల పాలై అనంతరం మృతి చెందాడు. ఈ సందర్భంగా మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పర్శ రమేష్ మాట్లాడుతూ, నిదితుడు ఓడ్డేపల్లి రాజ్‌కుమార్ ఏ కుమార్ పాత కక్షలు మనసులో పెట్టుకొని మృత్తిడిని హత్య చేసినాడని వెల్లడించారు. నిందితుడిని గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు దర్యాప్తు కొనసాగుతోంది. ఈ సందర్భంగా ప్రజలు వ్యక్తిగత వివాదాలను హింసాత్మకంగా పరిష్కరించుకోవడానికి ప్రయత్నించకుండా, చట్టపరమైన మార్గాలను ఆశ్రయించాలని రామకృష్ణాపూర్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి నిందుతున్ని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన, మందమర్రి సిఐ, పి రమేష్, రామకృష్ణ పూర్ ఎస్ఐ శ్రీధర్ ని మరియు వారి సిబ్బందిని పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఈ తరం వైద్యులకు డా. బి.సి.రాయ్ ఆదర్శప్రాయుడు

### – జాతీయ వైద్యుల దినోత్సవ కార్యక్రమం లో , సీనియర్ వైద్యుడు డా. దుర్గాప్రసాద్ రావు

డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ ( డా.బి .సి. రాయ్ ) భారతదేశం గర్వించదగిన గొప్ప వైద్యుడు, సంఘ సంస్కర్త మరియు పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి. ఆయన అద్భుత సేవలకు గుర్తుగా ప్రతి సంవత్సరం జూలై 1న ( రాయ్ జన్మదినం) భారతదేశంలో "జాతీయ వైద్యుల దినోత్సవం" జరుపుకోవటం ఆనవాయితి అని సీనియర్ హోమియోపతి వైద్యుడు డా. జి. దుర్గాప్రసాద్ రావు అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కుత్బిగూడ నిత్య హోమియోపతి సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డా. రావు మాట్లాడుతూ , డా. బి. సి.రాయ్ తరతరాల వైద్యులకు ఆదర్శప్రాయుడని , సమాజ శ్రేయస్సు కొరకు తన సర్వస్వం ధారబోసిన మహనీయుడని , వైద్యులపై ఉన్న దృక్పథాన్ని పునర్నిర్మించిన మార్గదర్శకుడని కొనియాడారు. తాను రాజకీయాలల్లో ఎదిగి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి గా అధికారం చేపట్టినప్పటికీ, వైద్య వృత్తి ని వదిలిపెట్టకుండా , పేద ప్రజల ఆరోగ్యానికి , అభ్యుదయానికి ప్రాధాన్యం ఇచ్చి , నిస్వార్థమైన వైద్యసేవలు ఉచితంగా అందిచారని , జీవితమంతా ప్రజాసేవకే అంకితమయ్యారని తెలిపారు. బిధాన్ వారసత్వం భవిష్యత్ తరాల వైద్యులకు మరియు ప్రజా సేవకులకు స్ఫూర్తి అని, ఆయన జయంతి రోజున జరుపుకునే జాతీయ వైద్యుల దినోత్సవం సేవపట్ల ఆయనకున్న నిబద్ధతను,సమాజానికి ఆయన అందించిన సేవలను గుర్తుచేస్తుందని





డా.దుర్గాప్రసాద్‌రావుఅభిప్రాయపడ్డారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in

01 బుధవారం జూలై 2026.



కొత్తకోట పట్టణ కేంద్రంలోని నాలుగో వార్డుకు చెందిన ఈగపూరి తిరుపతి రెడ్డి అకాల మరణం చెందడంతో విషయం తెలుసుకున్న ఉమ్మడి పాలమూరు జిల్లా సిడిసి మాజీ చైర్మన్ భీసం చెన్నకేశవరెడ్డి గారు వారి పార్ధీవ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కొత్తకోట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాబు రెడ్డి, కౌన్సిలర్ మంజుల రామకృష్ణ యాదవ్, ఎయంసి మాజీ వైస్ చైర్మన్ యాదగిరి, మాజీ కో ఆప్షన్ సభ్యులు అద్వానీ శ్రీనివాస్, మేఘా రెడ్డి, మాజీ వార్డు సభ్యులు సింధు గార్మెంట్ వెంకటేష్, తిమ్మన్న యాదవ్, నాగిరెడ్డి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# పుష్ప సినిమాకు మించిన స్కెచ్



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి బూర్గంపాడు
సినిమా తెరపై పుష్ప రాజ్ లారీల్లో ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ పోలిసినను బురిడీ కొట్టించిన సన్నివేశాలకు ప్రేక్షకులు ఈలలు వేశారు అయితే అదే ఐడియాను నిజం జీవితంలో అమలు చేయాలని ప్రయత్నించిన ఒక స్మగ్లర్ చివరికి పోలీసులకు చిక్కిపోయాడు ఛత్తీస్గఢ్ సరిహద్దు దాటించి పోలీసులు కళ్ళముందే కోట్ల రూపాయలు విలువైన గంజాయిని తరలించాలని స్మగ్లర్ పక్క ప్లాన్ వేశారు కానీ వారు ఎత్తుగడలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు చకచక్యంగా భగ్నం చేసి స్మగ్లింగ్ మూటను ఆట కట్టించారు బొర్లంపాడు మండలం సారపాక వద్ద మంగళవారం పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో భారీ గంజాయి పట్టుబలడం స్థానికంగా తీవ్ర కలకలం రేపిందినమ్మదగిన సమాచారంతో సారపాక చెక్ పోస్ట్ వద్ద అప్రమత్తమైన బుర్లంపాడు పోలీసులు చత్తీస్గఢ్ వైపు నుంచి వస్తున్న ఒక లారీ కంటైనర్ను ఆపారు పైకి చూస్తే ఏదో సాధారణ వస్తువుల రవాణా వాహనం లాగే కనిపించింది కానీ లోపల ఏదో తేడా ఉందన్న పోలీసుల అనుమానంతో కంటిన్యూ క్షుణ్ణంగా పరిశీలించారు సినిమా స్టైల్ లో ఓ కంటైనర్ లోపల ప్రత్యక్షంగా ఏర్పాటు చేసిన రహస్య కర్రలను చూసి పోలీసులే ఆశ్చర్యపోయారు. ఆ గదులను తెరిచి చూడగా గుట్టలుగా అమర్చిన గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయి పోలీసులు స్వాధీనం చేసుకునే గంజాయి విలువ అంతర్జాతీయ మార్కెట్లో సుమారు మూడు కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశారు కంటైనరతో పాటు గంజాయిని సీజ్ చేసిన పోలీసులు తప్పించుకోవాలని చూసిన లారీ డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించారు ఈ భారీ స్మగ్లింగ్ వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరనే కోణంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు గమ్యస్థానం ఎటు ? రూ 3 కోట్ల రూపాయల గంజాయిని ఏ రాష్ట్రానికి లేదా ఏ మెట్రో నగరానికి తరలిస్తున్నారు? దీని వెనక ఉన్న మూట ఎవరు ఈ నెట్వర్క్ వెనక ఉన్న అంత రాష్ట్ర స్మగ్లింగ్ కింగ్ ప్రిన్స్ ఎవరు? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానం రాబట్టేందుకు డ్రైవర్ను పోలీసులు గట్టిగా విచారిస్తున్నారు కేసు నమోదు చేసిన బూర్గంపాడు పోలీసులు త్వరలోనే ఈ గంజాయి ముఠా గుట్టు రట్టు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు

# ఆపదలో అండగా ప్రభుత్వం..

## రాయపోల్ కుటుంబాలకు రూ.1.20 లక్షల ఆర్థిక చేయూత



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 30:-
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ శాసనసభ్యుడు మల్ రెడ్డి రంగారెడ్డి రాయపోల్ గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారుల కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని అందించారు. మొత్తం రూ. 1,20,000 విలువైన రెండు చెక్కులను లబ్ధిదారుల తరపున వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సహాయంలో భాగంగా పల్లపు ఎల్లమ్మకు రూ. 60,000, పల్లపు శ్రీనుకు రూ. 60,000 చొప్పున ప్రభుత్వం ఆర్థిక మద్దతు కల్పించింది. ఆర్థిక ఇబ్బందులు, అత్యవసర వైద్య అవసరాల సమయంలో సీఎంఆర్ఎఫ్ నిరుపేద కుటుంబాలకు గొప్ప భరోసాగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలు పూర్తి అవగాహన పెంపొందించుకుని అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ వాటి ప్రయోజనాలను పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ భూపతి గళ్ల మహిపాల్, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మంకాల కరుణాకర్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఐ హాస్పిటల్ ద్వారా 8 మందికి కంటి ఆపరేషన్లు




అనకాపల్లి వర్తక సంఘం రోటరీ ఐ హాస్పిటల్ నందు డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి చే ఎనిమిది మందికి ఐ ఓ ఎల్ ఆపరేషన్లు చేయడం జరుగుతుంది ఈ ఆపరేషన్ ఉచితంగా చేస్తూ ఆపరేషన్ చేయించుకున్న వారికి కళ్ళజోళ్ళు మందులు ఉచితంగా ఇవ్వబడును ఈ కళ్ళజోళ్ళు మందులు ఉచితంగా ఇచ్చే కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ సభ్యులు పీ.జే నాయుడు. పేర్రాజు .ఏబీవీపీ అనకాపల్లి శాఖ సాన త్రినాథ్ .రాజేష్ .గోపాల్ రావు చేతులుగా ఇవ్వడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో రోటరీ ఐ హాస్పిటల్ చైర్మన్ బుద్ధ రమణాజీ, కో చైర్మన్ కే సతీష్,క్లబ్ సభ్యులు రాజేశ్వర్ ప్రసాద్ సోమ సుందర్,కే ఎల్ ఎం కుమార్ అచ్యుతరామయ్య ,టీవీఎస్ ఎన్ మూర్తి మరియు హాస్పటల్ సిబ్బంది గౌరీపతి పాల్గొన్నారు.

# ఎం.పీ.యూ.పి.ఎస్. గుమ్మడవెల్లి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయం



హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూన్ 30

కందుకూరు మండలం, రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఎం.పీ.యూ.పి.ఎస్. గుమ్మడవెల్లి ప్రభుత్వ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్యనమోదు గణనీయంగా పెరగడం విశేషం.
గత 202526 విద్యా సంవత్సరంలో పాఠశాలలో మొత్తం 86 మంది విద్యార్థులు ఉండగా, ఏడో తరగతి పూర్తి చేసిన 10 మంది విద్యార్థులు ఉన్నత పాఠశాలలకు వెళ్లడంతో ఈ విద్యా సంవత్సరం ప్రారంభానికి పాఠశాల బలం 76 మందికి చేరింది.
ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంతో పాటు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్గఢ్, జార్ఖండ్, బీహార్ రాష్ట్రాల నుంచి వలస వచ్చిన కుటుంబాల పిల్లలను గుర్తించి, వారి తల్లిదండ్రులను ప్రత్యక్షంగా కలిసి ప్రభుత్వ పాఠశాలలో లభించే నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, ప్రీ-ప్రైమరీ పాఠశాల, ఆంగ్ల మాధ్యమ బోధన వంటి సౌకర్యాలను వివరించి పాఠశాలలో చేర్పించడం జరిగింది.
దీంతో ఈ విద్యా సంవత్సరంలో 66 మంది నూతన విద్యార్థులు చేరగా, ప్రస్తుతం ప్రీ-ప్రైమరీ పాఠశాల నుంచి 7వ తరగతి వరకు మొత్తం 142 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇది పాఠశాల అభివృద్ధిలో ఒక విశిష్ట మైలురాయిగా నిలిచింది.
ఈ ఘన విజయానికి గుమ్మడవెల్లి గ్రామ సర్పంచ్ శ్రీ పల్సా మహేష్ గౌడ్ సార్ అందించిన సంపూర్ణ సహకారం ఎంతో అభినందనీయం. అలాగే పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఎన్. శోభ మేడమ్ కూడా విద్యార్థుల చేరిక కార్యక్రమంలో విశేష సహకారం అందించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడ్డారు.
అదేవిధంగా, ప్రధానోపాధ్యాయులు ఎం. ధర్మ నాయక్ నాయకత్వంలో ఉపాధ్యాయ బృందమైన శ్రీకాంత్, విజయదుర్గ, రాధిక, భరత్ కుమార్, అహమద్బి జనాభా లెక్కల విధుల్లో నిమగ్నమై ఉన్నప్పటికీ, పాఠశాలపై ఉన్న ప్రేమ, బాధ్యతతో ప్రతి ఇంటికి వెళ్లి తల్లిదండ్రులను చైతన్యపరిచి, ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసాన్ని పెంపొందిస్తూ 66 మంది నూతన విద్యార్థులను చేర్పించడం విశేషమైన విజయంగా నిలిచింది.
ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం. ధర్మ నాయక్ మాట్లాడుతూ, ఈ విజయానికి సహకరించిన గ్రామ సర్పంచ్ శ్రీ పల్సా మహేష్ గౌడ్ సార్ అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఎన్. శోభ మేడమ్ , గ్రామ ప్రజలకు, తల్లిదండ్రులకు, అలాగే తమ ఉపాధ్యాయ బృందమైన శ్రీకాంత్, విజయదుర్గ, రాధిక, భరత్ కుమార్, అహమద్బి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.
ఎం. ధర్మ నాయక్
ప్రధానోపాధ్యాయులు
ఎం.పీ.యూ.పి.ఎస్., గుమ్మడవెల్లి
కందుకూరు మండలం, రంగారెడ్డి జిల్లా

# ఇబ్రహీంపట్నం పోలీస్ వ్యవస్థపై కమిషనర్ ఆకస్మిక సమీక్ష.. పనితీరుపై కీలక ఆదేశాలు

## ప్రజాసేవే లక్ష్యం.. ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫ్యూచర్ సిటీ కమిషనర్ దిశానిర్దేశం






హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 30:-
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్తో పాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ను ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, ఐపీఎస్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి అధికారుల పనితీరును సమీక్షించారు. స్టేషన్లలో నమోదైన కేసుల స్థితిగతులు, దర్యాప్తు వేగం, డిజిటల్ విధానాల అమలు, ఆధారాల సేకరణ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.
పెండింగ్లో ఉన్న కేసులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని, నేర నియంత్రణలో ఆధునిక సాంకేతికతను మరింత సమర్థంగా వినియోగించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడం ప్రతి పోలీసు సిబ్బంది బాధ్యత అని స్పష్టం చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు కార్యాలయ నిర్వహణలో క్రమశిక్షణ పాటించాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ నివాస సముదాయాన్ని పరిశీలించిన కమిషనర్ అక్కడి మౌలిక వసతులు, నిర్వహణపై అధికారులతో చర్చించారు. సిబ్బంది సంక్షేమానికి అవసరమైన సౌకర్యాల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొంటూ, నాటిన మొక్కలను సంరక్షించడంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం డీసీపీ కె. నారాయణ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసీపీ కె.వి.పి. రాజు, ఇబ్రహీంపట్నం ఎస్హెచ్ఓ ఎం. మహేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్హెచ్ఓ సి. హెచ్. జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆధారాలు మా దగ్గర ఉన్నాయి చూసే దమ్ము మీకుందా బి ఆర్ ఎస్ పార్టీకి సవాల్ విసిరిన కా కిశ్వర్ ముదిరాజ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు



హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూన్ 30
కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించిన నిన్న బిఆర్ఎస్ నాయకులు కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీ లో అభివృద్ధి ఏమి జరగలేదు అంటున్నారు కదా మీకు కంటి చూపు ఉంటే ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న అభివృద్ధి చూద్దాము రండి. 330 పిట్ల రోడ్డు . మధ్యలో మెట్రో రైలు మార్గం. భారతదేశంలో మొట్టమొదటిసారిగా నెట్ జీరో గ్రీన్ ఫీల్డ్ స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకుంటుంది. ఈ నగరం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఏఐ సిటీ , లైఫ్ సేనన్స్ హబ్, గ్లోబుల్ ఎడ్యుకేషన్ కస్టర్, మరియు అధునాతన డేటా సెంటర్లు, ఏర్పాటు చేయడానికి ప్రపంచ స్థాయి దిగ్గజ సంస్థలు తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు ఎం ఓ యు ఎస్ కుదుర్చుకున్నాయి అని కాకి ఈశ్వర్ ముదిరాజ్ వివరించారు.
బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తమ మాటలతో తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు మళ్లీ ఒకసారి కాంగ్రెస్ పార్టీ గురించి కానీ ఫ్యూచర్ సిటీ అభివృద్ధి గురించి గానీ అబద్ధాలు మాట్లాడకూడదని హెచ్చరించారు ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన ఆధారాలు జీవోలు పెట్టుబడులు తదితర పత్రాలను మీడియా ముందుకు వివరంగా చూపించారు బిఆర్ఎస్ నాయకులు రాజకీయ పరిజ్ఞానం లేకుండా మాట్లాడడం సరికాదన్నారు మహేశ్వరంలో గత పది సంవత్సరముల నుండి ఎంత మందిని మోసం చేశారు ఎన్ని భూములు ఆక్రమించారు తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని సమయం వచ్చినప్పుడు అన్ని ప్రజలకు తెలియజేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ దోమ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడగూటి జంగయ్య ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్, మహేశ్వరం పట్టణ శాఖ ఉపాధ్యక్షులు దుంపల ప్రకాష్, మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు కాకి శివరామకృష్ణ ముదిరాజ్, సీనియర్ నాయకులు మోతే యాదయ్య, గగనం ఆంజనేయులు, గడ్డం నారాయణరెడ్డి,సేవాదళ్ ప్రధాన కార్యదర్శి తడకల పరమేష్, ఉపాధ్యక్షులు మాడుగుల సాయిరాం, మొలగాసి నరసింహ, తదితరులు పాల్గొన్నారు

# రాజాసింగ్‌కు నాంపల్లి ప్రత్యేక కోర్టులో భారీ ఊరట



గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు నాంపల్లి ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు నుంచి భారీ ఊరట లభించింది. ఆయనపై నమోదైన కేసును కోర్టు పూర్తిగా కొట్టివేస్తూ, రాజాసింగ్‌ను నిర్దోషిగా ప్రకటిస్తూ కోర్టు తుది తీర్పునిచ్చింది. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత ఆయనపై మోపిన ఆరోపణలకు సరైన సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది.కేసు వివరాల్లోకి వెళితే... 2022 ఆగస్టులో హైదరాబాద్‌లో స్టాండప్ కమెడియన్ మునావర్ ఫారూఖీ షో నిర్వహించడాన్ని రాజాసింగ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ క్రమంలో ఆయన యూట్యూబ్‌లో విడుదల చేసిన ఒక వీడియో దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. రాజాసింగ్ మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మాట్లాడారంటూ నగరంలోని పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీనిపై స్పందించిన మంగళ్‌హాట్ పోలీసులు ఆయనపై 153ఏ, 295ఏ, 505(2) తదితర సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. 2022 ఆగస్టు 23న పోలీసులు రాజాసింగ్‌ను అరెస్ట్ చేసినప్పటికీ, అరెస్ట్ ప్రక్రియలో సరైన నిబంధనలు (41ఏ సీఆర్‌పీసీ నోటీసు వంటివి) పాటించలేదంటూ స్థానిక కోర్టు రిమాండ్‌ను తిరస్కరించి, ఆయనను వెంటనే విడుదల చేసింది. అయితే, ఆ తర్వాత నగరంలో చోటుచేసుకున్న నిరసనలు, శాంతిభద్రతల సమస్యలను కారణాంగా చూపిస్తూ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పోలీసులు ఆయనపై పీడీ యాక్ట్ ప్రయోగించారు. దీంతో రాజాసింగ్ దాదాపు 77 రోజుల పాటు జైలులో గడపాల్సి వచ్చింది.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
01 బుధవారం జూలై 2026.

# ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా గవర్నమెంట్ స్కూల్ను తీర్చిదిద్దిన గ్రామ సర్పంచ్ చేపంగి పంగి ప్రవీణ్ నందిగామ నరసింహ

హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూన్ 30

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కోళ్ల పడకల్ గ్రామంలో

ప్రైవేట్ స్కూల్ కి దీటుగా గవర్నమెంట్ స్కూల్

పల్లెలు పట్నాలు ఎక్కడైనా సరే ఆంగ్ల మధ్యమ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులు ఖర్చు చేసి ప్రైవేట్ పాఠశాలలు చేర్పిస్తున్నారు గ్రామాలు మండల కేంద్రాలలో ఆంగ్ల మధ్యమ పాఠశాలలు రావడంతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు తగ్గుతున్నాయి రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కొల్లాపూర్కలకు లోను అదే పరిస్థితి ఎదురైంది ఇలాగైతే మన ఊరి సర్కారు బడి మూతపడుతుందన్న ఉద్దేశం తో గ్రామస్తులంతా సమిష్టిగా ఒక్క నిర్ణయం తీసుకున్నారు సర్ప ంచి చేపంగీ ప్రవీణ్ మాజీ ఎంపిటిసి సభ్యుడు చంద్రయ్య వార్డు సభ్యుడు నందిగామ నరసింహ గ్రామ పెద్దలు ప్రభాకర్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల సంఖ్య ఎలా పెంచాలన్న అంశంపై చర్చించారు సమీప గ్రామాలు సిద్దాపూర్ దుబ్బచర్ల నంది నగర్ తండా సుభాన్పూర్ సహా 8 గ్రామాల నుండి విద్యార్థులను రప్పించేందుకు గ్రామస్తుల మద్దతు తో రోటరీ క్లబ్ అఫ్ జూబిలేహిల్స్ హైదరాబాద్ మొయినాబాద్ మరియు ఐపిల్ కన్స్ట్రక్షన్ వారి సహకారంతో రెండు బస్సులను ఏర్పాటు చేశారు విద్యార్థులు ఈ బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్నారు ...



# V5 గ్లోబల్ నౌ యూట్యూబ్ న్యూస్ ఛానల్ ప్రారంభం






హైదరాబాద్, జూన్ 30: ప్రముఖులు, శ్రేయోభిలాషులు మరియు మీడియా ప్రతినిధుల సమక్షంలో హైదరాబాద్, కాచిగూడలో 'ఎ5 గ్లోబల్ నౌ' కొత్త డిజిటల్ మీడియా ప్లాట్ఫామ్ మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. శాసన మండలి సభ్యులు దయానంద్ బొగ్గరపు చేతుల మీదుగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన లాంఛనంగా రిబ్బన్ను కత్తిరించి ఛానల్ను ప్రారంభించారు. దీనితో డిజిటల్ వార్తల రంగంలో ఎ5 గ్లోబల్ నౌ ప్రస్థానం అధికారికంగా మొదలైంది. ఈ కార్యక్రమం సాంప్రదాయ పద్ధతులతో ప్రారంభమైంది. వేద పండితులు పూజలు నిర్వహించి కొత్త సంస్థకు శ్రేయస్సు, విజయం కలగాలని ఆశీర్వదిస్తూ వేద మంత్రాలను పఠించారు. ఈ కార్యక్రమానికి వి5 గ్లోబల్ నౌ ప్రధాన సంపాదకులు ఎన్. ఆర్. లక్ష్మణ రావు, వ్యవస్థాపకులు నరేందర్ చతుర్వేది ముఖ్య అతిథిగా విచ్చేసి శోభను చేకూర్చారు. ప్రారంభోత్సవ కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్సీ దయానంద్ బొగ్గరపు ఛానల్ ప్రారంభ వీడియోను రికార్డ్ చేసి, చిత్రీకరించారు. దీనితో ఛానల్ అధికారికంగా డిజిటల్ రంగంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవస్థాపక బృందాన్ని అభినందించి ఛానల్ విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు. వేగంగా మారుతున్న నేటి మీడియా ప్రపంచంలో విశ్వసనీయమైన, బాధ్యతాయుతమైన డిజిటల్ జర్నలిజం యొక్క ప్రాముఖ్యత పెరుగుతోందని ఆయన నొక్కి చెప్పారు. వి5 గ్లోబల్ నౌ ప్రారంభం, యూట్యూబ్ వేదిక ద్వారా ప్రేక్షకులకు సకాలంలో, కచ్చితమైన, ప్రభావవంతమైన వార్తా కవరేజీని అందించాలనే తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. వ్యవస్థాపకులు హాజరైన ప్రముఖులకు, అతిథులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వీక్షకుల కోసం విశ్వసనీయమైన మరియు చైతన్యవంతమైన వార్తా వేదికను నిర్మించడానికి తమ అంకితభావాన్ని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి దానిని విజయవంతం చేసిన హాజరైన వారందరికీ శ్రేయోభిలాషులకు మరియు మద్దతుదారులకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రపంచ స్థాయి అవకాశాలపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేసిన అమెరికా ప్రముఖుడు







హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 30:-
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం: సమీపంలోని సోమవారం రోజున గురు నానక్ విశ్వవిద్యాలయాన్ని అమెరికాలో స్థిరపడి వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖ పారిశ్రామికవేత్త సన్నీ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల యాజమాన్యం ఆయనకు సాదర స్వాగతం పలికి ఘనంగా సన్మానించింది. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన తన అనుభవాలను పంచుకున్నారు.
ప్రపంచ స్థాయిలో ఎదగాలంటే వినూత్న ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకురావడం, సృజనాత్మకతను పెంపొందించుకోవడం, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడం అత్యంత అవసరమని సన్నీ రెడ్డి సూచించారు. ఉన్నత విద్యతో పాటు ఆధునిక పరిజ్ఞానంపై పట్టు సాధిస్తే ప్రపంచవ్యాప్తంగా ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చని చెప్పారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ ప్రతిభను నిరంతరం మెరుగుపరుచుకుంటూ ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గురు నానక్ విద్యాసంస్థల ఉపాధ్యక్షుడు, గురు నానక్ విశ్వవిద్యాలయ ఛాన్సలర్ సర్దార్ గగన్దీప్ సింగ్ కోహ్లీ, గురు నానక్ విద్యాసంస్థల నిర్వహణ సంచాలకుడు, విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ హెచ్.ఎస్. సైనీతో పాటు విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, విభాగాధిపతులు, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. విదేశీ నిపుణులు, ప్రముఖులతో ఇటువంటి పరస్పర అవగాహన కార్యక్రమాలను తరచుగా నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో విశాల దృక్పథం, నాయకత్వ నైపుణ్యాలు, ప్రపంచ స్థాయి పోటీతత్వానికి అవసరమైన సామర్థ్యాలు పెంపొందుతాయని విద్యాసంస్థల యాజమాన్యం పేర్కొంది.

# మందారం యాదయ్య విగ్రహాని ఆవిష్కరించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి చింతపల్లి
చింతపల్లి మండలం గొడుకొండ్ల (మాల్) గ్రామానికి చెందిన మందారం యాదయ్య విగ్రహాని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యాదయ్య మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు. యాదయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, మల్లోజు జగన్, పులిరాజు గౌడ్,రామకృష్ణ, నిరంజన్ గౌడ్, జిట్ట జగదీష్, గ్యార పోచయ్య,ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

# ఓటరు నమోదు ప్రత్యేక సవరణలో ప్రజలు భాగస్వాములు కావాలి: చిలుక మధుసూదన్ రెడ్డి అర్హులందరి పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 30:-
రంగారెడ్డి జిల్లా: అనాజ్పూర్ గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్న బీఎల్వోలు, బీఎల్ఏల పనితీరును తెలుసుకుని, నమోదు ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హత ఉన్న ప్రతి పౌరుడు తప్పనిసరిగా తన వివరాలను నమోదు చేయించుకోవాలని, అధికారులు అడిగే సమాచారాన్ని సకాలంలో అందించాలని కోరారు. రెండు రంగు పాస్పోర్ట్ సైజు ఫొటోలతో పాటు అవసరమైన పత్రాలు సమర్పిస్తే నమోదు ప్రక్రియ సులభంగా పూర్తవుతుందని తెలిపారు.
ఓటరు జాబితాలో అర్హుల పేర్లు తప్పకుండా ఉండేలా చూసుకోవడంతో పాటు, అర్హత లేని పేర్లను నిబంధనల ప్రకారం తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితాకు అత్యంత ప్రాధాన్యం ఉందని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పాలెం శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, బీఎల్వో అరుణ తదితరులు పాల్గొన్నారు.

# పీజిఆర్ఎస్ బాధితుల కు ఏడు రోజుల్లో న్యాయం జరగాలి.... : పోలీసు అధికారులకు అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా



బాధితుల ముఖంలో నవ్వే పోలీసు వ్యవస్థకు అసలైన కొలమానమని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి భారీగా బాధితులు తరలివచ్చారు. ఎస్పీ స్వయంగా బాధితులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ రోజటి వేదికలో మొత్తం 62 ఫిర్యాదులను స్వీకరించారు.వచ్చిన 62 ఫిర్యాదులలో ఎక్కువగా ఈ క్రింది సమస్యలపైనే ప్రజలు ఆశ్రయించారు:సివిల్ వివాదాలు: భూ తగాదాలు, ఆస్తి గొడవలు, ఆర్థిక మోసాలు. కుటుంబ సమస్యలు: భార్యాభర్తల వేధింపులు, గృహ కలహాలు. శాంతిభద్రతలు మరియు పౌర సమస్యలు.ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ, అక్కడికక్కడే సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడి కఠిన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుపై గరిష్టంగా వారం రోజుల్లోపు విచారణ పూర్తి చేసి బాధితుడికి న్యాయం చేయాలి. ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా, కేవలం నిజాల ఆధారంగా పారదర్శకంగా దర్యాప్తు జరగాలి. స్టేషన్లో కేసు ఏ దశలో ఉందో బాధితులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ వారిలో నమ్మకం నింపాలి.విచారణ ముగిసిన వెంటనే తీసుకున్న చర్యలపై పూర్తి నివేదికను జిల్లా కార్యాలయానికి పంపాలి. "ముఖ్యంగా మహిళల రక్షణ, భద్రత విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదు. మహిళలను, సామాన్యులను మోసగించే వారిపై చట్టపరంగా ఉక్కుపాదం మోపుతాం. బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి తమ సమస్యలను తెలియజేయవచ్చు. మీకు అండగా నిలవడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, ఎస్సై శ్రీనివాస రావు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది మరియు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కమ్మగూడలో ఓటరు నమోదు ప్రక్రియ విజయవంతానికి కాంగ్రెస్ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 30:-
కమ్మగూడ గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా పునఃసమీక్ష (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీహెచ్ఎంసీ తొర్రూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాజీ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య అధ్యక్షత వహించారు.
సమావేశానికి గ్రామంలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాలో కొత్త పేర్ల నమోదు, వివరాల సవరణ, చిరునామా మార్పు, ఇతర ప్రక్రియలపై వారికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం బూత్ ప్రతినిధులకు గుర్తింపు కార్డులతో పాటు సంబంధిత ఓటర్ల జాబితాలను అందజేశారు.
జీహెచ్ఎంసీ 273వ బూత్ లెవల్ ఆఫీసర్ ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కోరారు.కొశికె ఐలయ్య మాట్లాడుతూ, ప్రతి బూత్ ప్రతినిధి ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరించి, అవసరమైన సవరణలు చేయించేందుకు చొరవ చూపాలని అన్నారు. గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైతే సవరణలు పూర్తి చేసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.



హైద్రాబాద్ ఎస్టేట్

01 బుధవారం జూలై 2026.

# పేద విద్యార్థులపై ఫీజుల భారం మోపుతున్న ఎస్ ఆర్ విద్యాసంస్థలు

## – ఆల్ ఇండియా స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్,



పేద, మధ్యతరగతి విద్యార్థుల నుంచి వివిధ పేర్లతో అదనపు రుసుములు వసూలు చేస్తూ ఆర్థిక భారం మోపుతున్నారని ఎస్ ఆర్ విద్యాసంస్థల యాజమాన్యంపై ఆల్ ఇండియా స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ ఆరోపించారు. సోమవారం హనుమకొండలోని కాకతీయ విశ్వవిద్యాలయంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ట్యూషన్ ఫీజులతో పాటు క్యాంటీన్ ఫీజు, కాషన్ డిపాజిట్, హాట్ వాటర్, దోబీ తదితర పేర్లతో అదనపు రుసుములు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు తమకు అందాయని తెలిపారు.

అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా క్యాంపస్‌ల నిర్వహణ, అకాడమీల పేర్లతో అక్రమ వసూళ్లు, వివిధ సొసైటీల పేర్లతో ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నాయనే ఆరోపణలపై సంబంధిత శాఖలు సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పన్నుల చెల్లింపులు, జీఎస్టీ, ఆదాయపు పన్ను నిబంధనల అమలు తదితర అంశాలపై సంబంధిత ప్రభుత్వ శాఖలు సమగ్ర దర్యాప్తు నిర్వహించి, అక్రమాలు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులు, తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపే సంస్థలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, ఫీజుల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బుధవారం ఆల్ ఇండియా స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ చైర్మన్ బుర్ర సంజయ్ కుమార్ హనుమకొండ పర్యటించనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు వినతిపత్రాలు అందజేయడం, వివిధ విద్యార్థి సంఘాలతో సమావేశాలు నిర్వహించడం, అనంతరం నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో రాజు, రాకేష్, మనీష్ తదితర విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేగొండలో ఎస్‌బిఐ బీసీ సీఎస్‌పీ పాయింట్ ప్రారంభం..

## – బ్యాంక్ మేనేజర్ నరేష్,

## – జీరో అకౌంట్లు, కేవైసీ సేవలు అందుబాటులోకి.



రేగొండ గ్రామం గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ చేసేందుకు రేగొండలో ఎస్‌బీఐ బ్యాంక్ బీసీ సీ.ఎస్.పీ పాయింట్‌ను ప్రారంభించారు. రేగొండ ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ నరేష్ చేతుల మీదుగా ఈ మినీ బ్యాంక్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ సీ.ఎస్.పీ పాయింట్‌ను నారాయణపూర్ గ్రామానికి చెందిన మోటం రాజుకు కేటాయించారు. ఇక్కడ జీరో బ్యాలెన్స్ అకౌంట్లు తెరవడం, కేవైసీ ,అప్‌డేషన్, నగదు డిపాజిట్, విత్‌డ్రా వంటి సేవలు అందుబాటులో ఉంటాయని మేనేజర్ నరేష్ తెలిపారు. 10 సంవత్సరాలు పైన నిండిన ప్రతి ఒక్కరూ ఈ సీఎస్‌పీ పాయింట్ ద్వారా జీరో అకౌంట్ తెరవవచ్చుని, బ్యాంక్‌కు వెళ్లే అవసరం లేకుండా గ్రామంలోనే బ్యాంకింగ్ సేవలు పొందవచ్చని సీఎస్‌పీ నిర్వాహకుడు మోటం రాజు తెలిపారు. బ్యాంకు ఖాతా, నగదు లావాదేవీలు, ఇతర బ్యాంకింగ్ సమాచారం కోసం మోటం రాజు ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలో వార్డుల సమస్యలపై వినతి

శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో 11, 12 వార్డుల కాలనీ వాసులు తమ ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ గజ్జి ఐలయ్య, ఉపసర్పంచ్ రాజు,పంచాయతీ కార్యదర్శి రాజారాం లకు వినతిపత్రం అందజేశారు. 11, 12 వార్డుల్లోని ఈరమ్మ గండిలలో నీరు నిల్వ ఉండకుండా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని, లేకపోతే దోమల వ్యాప్తితో ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా 11వ వార్డులో నివాస గృహాలపై నుంచి 11 కేవీ విద్యుత్ లైన్లు వెళ్లడం,ఇళ్ల మధ్యలో ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో తరచూ ఎర్త్ రిటర్న్ సమస్య ఏర్పడుతోందని తెలిపారు. దీంతో బల్బులు, టీవీలు, ఫ్రిజ్‌లు, ఫ్యాన్లు వంటి విద్యుత్ పరికరాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని గ్రామ సభలో కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ కందగట్ల ప్రవీణ్ కుమార్, పిఏసియస్ డైరెక్టర్ ప్రకాశం, అరుణ,చందనాల కళావతి, చల్ల లక్ష్మి, వంగ మమత,బంక ప్రవీణ్, బూర జనార్ధన్, చందనాల శేఖర్,కుసుమ రమేష్,చల్ల



ఇందుతేజ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్ననితిన్ నబీన్



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమును సోమవారం సాయంకాలం బి.జె.పి జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ సందర్శిం చారు. ఆలయానికి విచ్చేసిన నితిన్ నబీన్ కు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభం, మంగళ వాద్యాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా వల్లభగణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజా నంతరం ఆలయ మహామండపంలో మహ దాశీర్వచ నం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ఆలయ స్థల పురాణం వివరించి ప్రసాదములు అందజే శారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్రావు, కె. లక్షణ్, మార్తినేని ధర్మారావు, రావుపద్మ, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, కాళీ ప్రసాద్, కొండేటి శ్రీధర్, గంటా రవికుమార్ బి.జె.పి కార్యకర్తలు తదితరులున్నారు.

# నూతన కమిషనర్ కు కలెక్టర్ శుభాకాంక్షలు





గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన టి. వెంకన్న సోమవారం హను మకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి చాహత్ బాజ్పాయ్ ను హన్మకొండ కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజే శారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ నూతన కమిషనర్కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నగర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన ము న్సిపల్ సేవల అందజేత, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా తదితర అంశాలపై వారు చర్చించారు.

# మాస్టర్ జి కళాశాలలో విద్య అవగాహన సదస్సు

## – చీఫ్ గెస్ట్ గా పాల్గొన్న ఉన్నత విద్యా మండలి చైర్మన్



హనుమకొండలోని మాస్టర్జీ డిగ్రీ పీజీ కళాశాలలో నూతన 2026-27 సంవత్సరం డిగ్రీ పీజీ సిలబస్ పై విద్య అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. కిష్టారెడ్డి హాజరై మాట్లాడుతూ, డిగ్రీ దండగ కాదు,పండుగ అని రాబోవు రెండు దశాబ్దాలు విద్యారంగం చాలా కీలకం అన్నారు. కొత్తగా కొన్ని కోర్సులు తీసుకురావడం జరిగిందని ట్రెండింగ్ సబ్జెక్ట్స్ తీసుకురావడం జరిగిందని ప్రతి అధ్యాపకులు కొత్త సమాచారాన్ని నూతన సిలబస్ కు అనుగుణంగా అవగాహన పరుచుకుంటూ ముందుకు సాగాలని అలాగే కొత్త టెక్నాలజీని పునికిపుచ్చుకోవాలని అన్నారు. మాస్టర్ జీ విద్యాసంస్థల చైర్మన్ సంఘంరెడ్డి సుందర్ రాజ్ మాట్లాడుతూ అధ్యాపకులు ఎప్పటికప్పుడు నూతన సిలబస్ ను అవగాహన చేసుకుంటూ విద్యార్థులు అద్భుతంగా వాళ్ళు ఉద్యోగాల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. అలాగే కళాశాలలకు విశ్వవిద్యాలయం కు అనుసంధానం ఉండాలని అన్నారు. కొత్త కోర్సులు వచ్చినప్పుడు అవగాహన సదస్సు నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ ఓ ఎస్ డి వెంకట్రామిరెడ్డి,కళాశాల జనరల్ సెక్రెటరీ సంగంరెడ్డి అచ్యుత్ రాజ్, విశ్వ రాజ్, ధనరాజ్, లక్ష్మీ నరసింహారావు, సూర్యనారాయణ, ధనలక్ష్మి, స్రవంతి, శ్రీనివాస్, అశోక్, అనురాధ, వివిధ కళాశాలల అధ్యాపకులు, ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా గుల్లగట్టు సంజీవ.

## సిపిఎస్ రద్దుకు నిబద్ధత ఉన్న సంఘం టిఎస్సి పిఎస్ఈయు మాత్రమే: గుల్లగట్టు సంజీవ

సిపిఎస్ ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు, గతంలో జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, భూపాల పల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం ములుగు జిల్లా అధ్యక్షులుగా 14 ఏళ్ళు గా ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్య ల మీద పోరాడుతున్న గుల్లగట్టు సంజీవ ని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ ఉత్తర్వులు జారీ చేశారు. సంజీవ చేరికతో సిపిఎస్ ఉద్యోగుల సంఘానికి మరింత బలం చేకూరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుల్ల గట్టు సంజీవ మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రుల సమస్య ల పైనపోరాడుతున్నప్పటికీ ఉద్యోగుల ప్రాథమిక డిమాండ్ అయిన సిపిఎస్ రద్దుకై నిబద్ధత కలిగిన ఏకైక సంఘం సిపిఎస్ ఉద్యోగుల సంఘం మాత్రమే అని సిపిఎస్ ఉద్యోగ సంఘాన్ని బలపరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్క సిపిఎస్ ఉద్యోగి పై ఉంది అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ కి, ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్ కి, కోశాధికారి నరేష్ గౌడ్ కి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎస్.రవిచంద్ర కి, జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్, ప్రధాన కార్యదర్శి



మంకిడి రవి కి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోటరీ ఐ హాస్పిటల్ ద్వారా 8 మందికి కంటి ఆపరేషన్లు

అనకాపల్లి వర్తక సంఘం రోటరీ ఐ హాస్పిటల్ నందు డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి చే ఎనిమిది మందికి ఐ ఓ ఎల్ ఆపరేషన్లు చేయడం జరుగుతుంది ఈ ఆపరేషన్ ఉచితంగా చేస్తూ ఆపరేషన్ చేయించుకున్న వారికి కళ్ళజోళ్ళు మందులు ఉచితంగా ఇవ్వబడును ఈ కళ్ళజోళ్ళు మందులు ఉచితంగా ఇచ్చే కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ సభ్యులు పీ.జే నాయుడు. పేర్రాజు .ఏబీవీపీ అనకాపల్లి శాఖ సాన త్రినాథ్ .రాజేష్ .గోపాల్ రావు చేతులుగా ఇవ్వడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో రోటరీ ఐ హాస్పిటల్ చైర్మన్ బుద్ధ రమణాజీ, కో




చైర్మన్ కే సతీష్,క్లబ్ సభ్యులు రాజేశ్వర్ ప్రసాద్ సోమ సుందర్,కే ఎల్ ఎం కుమార్ అచ్యుతరామయ్య ,టీవీఎస్ ఎన్ మూర్తి మరియు హాస్పటల్ సిబ్బంది గౌరీపతి పాల్గొన్నారు.

# మూసీ ప్రాజెక్టులో ఎవరికీ అన్యాయం జరగదు: మంత్రి పొంగులేటి

మూసీ నది పునరుద్ధరణ ప్రాజెక్టులో ఎవరికీ అన్యాయం జరగనీయబోమని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. భూసేకరణ, పునరావాసం అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి... మానవీయ కోణాన్ని దృష్టిలో ఉంచుకుని భూసేకరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇళ్లు కోల్పోయే కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని సూచించారు. భూములు కోల్పోయే రైతులకు తగిన పరిహారం, పునరావాసం అందించాలని, ఈ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. మూసీ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ నగరం మరింత



అందంగా మారాలని, విస్తృతంగా అభివృద్ధి చెందాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రాజెక్టు వల్ల ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
01 బుధవారం జులై 2026.

# ఈ వారం బాక్సాఫీస్ సందడి.. 'నాగబంధం' నుంచి ఆల్ఫా' వరకు భారీ రిలీజ్‌లు.. ఏ సినిమా ఎప్పుడు?

చాలా రోజుల తర్వాత తెలుగు బాక్సాఫీస్ ఈ వారం సందడిగా మారనుంది. మైథలాజికల్ విజువల్ స్పెక్టాకిల్ 'నాగబంధం', సైకలాజికల్ డ్రామా 'రావు బహదూర్'తో పాటు పలు ఆసక్తికరమైన తెలుగు, హిందీ, హాలీవుడ్ చిత్రాలు జూలై తొలి వారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. మరి ఈ వారం థియేటర్లలో విడుదల కానున్న సినిమాలపై ఓ లుక్కేద్దాం.వీశీజఅవం





రావు బహదూర్
యంగ్ హీరో సత్యదేవ్ ప్రధాన పాత్రలో, 'కేరాఫ్ కంచరపాలెం' దర్శకుడు వెంకటేశ్ మహా తెరకెక్కించిన సైకలాజికల్ ఎమోషనల్ డ్రామా 'రావు బహదూర్'పై మంచి అంచనాలు ఉన్నాయి. దీప థామస్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రాన్ని జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్ సమర్పణలో ఆ+ఆ మూవీస్, శ్రీచక్ర ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మించాయి. ఈ సినిమా జూలై 3న ప్రేక్షకుల ముందుకు రానుంది.

నాగబంధం
విరాట్ కర్ణ హీరోగా, అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందిన పాన్ ఇండియా మైథలాజికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'నాగబంధం' ఈ వారంలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ సినిమాపై భారీ హైప్‌ను తీసుకొచ్చాయి. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో జూలై 3న ఈ విజువల్ వండర్ విడుదల కానుంది.

బేబీ దూ డై దూ
ప్రముఖ నటి హుమా ఖురేషి ప్రధాన పాత్రలో నటించిన సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ 'బేబీ దూ డై దూ' కూడా జూలై 3న ప్రేక్షకుల ముందుకు రానుంది. చెవిటి, మూగ మహిళ పాత్రలో హుమా నటన ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. నచికేత్ సమంత్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు.

ఆల్ఫా
యశ్ రాజ్ ఫిలింస్ స్పై యూనివర్స్‌లో రూపొందిన తొలి మహిళా ప్రధాన యాక్షన్ థ్రిల్లర్ 'ఆల్ఫా' కూడా ఇదే వారంలో విడుదల కానుంది. ఆలియా భట్, శర్వరి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లో జూలై 3న థియేటర్లలోకి రానుంది.

మినియన్స్ అండ్ మాన్‌స్టర్స్
పిల్లలు, కుటుంబ ప్రేక్షకులను అలరించేందుకు ఇల్యూమినేషన్ స్టూడియోస్ నిర్మించిన యానిమేటెడ్ కామెడీ చిత్రం 'మినియన్స్ అండ్ మాన్‌స్టర్స్' జూలై 1న విడుదల కానుంది. మినియన్స్ సిరీస్‌ను ఇష్టపడే ప్రేక్షకులకు ఈ చిత్రం మంచి వినోదాన్ని అందించనుంది.

మొత్తంగా చూస్తే జూలై తొలి వారంలో యాక్షన్, మైథలాజికల్, సైకలాజికల్ డ్రామా, సస్పెన్స్ థ్రిల్లర్, యానిమేషన్ వంటి విభిన్న జానర్లలో సినిమాలు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యాయి. వీటిలో ఏ చిత్రం బాక్సాఫీస్ వద్ద విజేతగా నిలుస్తుందో చూడాలి.

# 'రంభ ఊర్వశి మేనక'..


## మళ్లీ కామెడీ బాటపట్టిన అల్లరి నరేశ్




గత కొంతకాలంగా 'నాంది', 'ఉగ్రం' వంటి సీరియస్, ఇంటెన్స్ పాత్రలతో ప్రేక్షకులను మెప్పించిన ప్రముఖ నటుడు అల్లరి నరేశ్, మళ్లీ తన ట్రేడ్ మార్క్ కామెడీతో అలరించేందుకు సిద్ధమయ్యారు. అల్లరి నరేశ్ పుట్టినరోజు సందర్భంగా తన 65వ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ సినిమాకు 'రంభ ఊర్వశి మేనక' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ చిత్రాన్ని ఒక సోషియో ఫాంటసీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నారు. టైటిల్‌తోనే సినిమాలో కామెడీ, ఫాంటసీ అంశాలు పుష్కలంగా ఉంటాయని స్పష్టమవుతోంది. ప్రఖ్యాత నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ పతాకాలపై ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చంద్రమోహన్ చింతాడ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అల్లరి నరేశ్ కామెడీ చిత్రాలకు పెట్టింది పేరు. అయితే, నటుడిగా తనను తాను కొత్తగా ఆవిష్కరించుకునే క్రమంలో ఇటీవల సీరియస్ కథలను ఎంచుకున్నారు. ఇప్పుడు మళ్లీ తన కామెడీ జానర్‌లోకి వస్తుండటంతో అభిమానులు, సినీ ప్రేక్షకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఈ సినిమాకు చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, 2026 సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు.

# ఎన్టీఆర్-త్రివిక్రమ్ భారీ ప్రాజెక్ట్... దైవిక నేపథ్యంతో దృశ్య కావ్యం!

యంగ్ టైగర్ ఎన్టీఆర్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో మరో భారీ చిత్రానికి రంగం సిద్ధమైంది. వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అభిమానుల నిరీక్షణకు తెరదించుతూ, ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు ఎన్టీఆర్ ఆసక్తికర పోస్టర్ ను పంచుకున్నారు. భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న కలయికల్లో ఇది ఒకటి కావడంతో ఈ ప్రకటనతో సినీ వర్గాల్లో ఉత్సాహం నెలకొంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'అరవింద సమేత వీర రాఘవ' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించడమే కాకుండా, విమర్శకుల ప్రశంసలు కూడా పొందింది. ఆ సినిమా తర్వాత మళ్లీ ఈ విజయవంతమైన ద్వయం చేతులు కలపడంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరాయి. ఈసారి సరికొత్త కథాంశంతో, మునుపెన్నడూ చూడని రీతిలో ఈ చిత్రం ఉండబోతోందని తెలుస్తోంది. దైవిక నేపథ్యంతో ఈ సినిమా రూపుదిద్దుకోనుందని చిత్ర వర్గాలు వెల్లడించాయి. కుమారస్వామి ఇతివృత్తంతో... పురాణాల స్ఫూర్తితో కూడిన కథ, లోతైన భావోద్వేగాలు, ఉత్కంఠభరితమైన యుద్ధ సన్నివేశాలు, సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించేలా ఈ దృశ్యకావ్యం ఉండబోతోందని సమాచారం. ఎన్టీఆర్ నటన, త్రివిక్రమ్ సంభాషణలు ఈ దైవిక కథకు మరింత బలాన్ని చేకూర్చనున్నాయని అభిమానులు భావిస్తున్నారు. ఈ భారీ చిత్రానికి సాంకేతిక బృందం కూడా అదే స్థాయిలో ఉండనుంది. సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందించనున్నారు. తన నేపథ్య సంగీతంతో సినిమాకు ప్రాణం పోసే అనిరుధ్, ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారని చిత్ర బృందం నమ్మకంగా ఉంది. నిర్మాణ విలువల విషయంలో ఏమాత్రం రాజీ పడకుండా, ఈ భారీ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు), నందమూరి కల్యాణ్ రామ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత విజయవంతమైన కలయికల్లో




ఒకటైన ఎన్టీఆర్-త్రివిక్రమ్ జోడీ, రెండు అగ్ర నిర్మాణ సంస్థలతో కలిసి వస్తుండటంతో ఈ చిత్రంపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. త్వరలోనే ఈ చిత్రంలోని ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను, చిత్రీకరణ షెడ్యూల్‌ను అధికారికంగా ప్రకటించనున్నారు.

# హీరోయిన్ హనీ రోజ్ కు క్షమాపణ చెప్పిన వ్యాపారవేత్త



కేరళకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బాబీ చెమ్మనూర్ హీరోయిన్ హనీ రోజ్‌కు బహిరంగంగా క్షమాపణలు చెప్పారు. ఒక జ్యువెలరీ షోరూమ్ ప్రారంభోత్సవ వేడుకలో హనీ రోజ్‌ను ఉద్దేశించి ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. తనపై లైంగిక భావనలతో కూడిన, అవమానకరమైన వ్యాఖ్యలు చేశారంటూ హనీ రోజ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో చెమ్మనూర్‌పై క్రిమినల్ కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో, బాబీ చెమ్మనూర్ తన ఫేస్‌బుక్ ఖాతా ద్వారా స్పందిస్తూ, తన వ్యాఖ్యలు హనీ రోజ్‌ను, ఆమె కుటుంబాన్ని బాధపెట్టాయని గ్రహించానని... ఈ ఉదంతానికి పూర్తి బాధ్యత వహిస్తూ మనస్ఫూర్తిగా క్షమాపణలు కోరుతున్నానని ప్రకటించారు. ఆమెను బాధపెట్టాలనే ఉద్దేశం తనకు ఏమాత్రం లేదని, ఈ సమస్యను సానుకూలంగా పరిష్కరించుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. అలాగే ఆమె తనపై పెట్టిన కేసును ఉపసంహరించుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు, ఈ వివాదంపై గతంలో మాట్లాడిన హనీ రోజ్... తన లుక్స్‌పై వచ్చే సరదా జోకులను, మీమ్స్‌ను తాను కూడా స్పోర్టివ్‌గా తీసుకుంటానని, కానీ ప్రతి దానికి ఒక హద్దు ఉంటుందని స్పష్టం చేశారు. అసభ్యకరమైన, గౌరవానికి భంగం కలిగించే వ్యాఖ్యలను ఏమాత్రం సహించేది లేదని ఆమె తేల్చి చెప్పారు. వ్యాపారవేత్త చెమ్మనూర్ చేసిన ఈ బహిరంగ క్షమాపణలపై హనీ రోజ్ ఇంకా స్పందించాల్సి ఉంది.


# పిల్లలను చంపేస్తామంటూ బెదిరింపులు.. సోషల్ మీడియాకు గుడ్‌బై చెప్పిన రాహుల్ రవీంద్రన్

సోషల్ మీడియాలో పెరుగుతున్న ద్వేషపూరిత వ్యాఖ్యలపై దర్శకుడు, నటుడు రాహుల్ రవీంద్రన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. తన పిల్లలను చంపేస్తామంటూ బెదిరింపులు రావడంతో 'ఎక్స్' వేదికను పూర్తిగా వీడుతున్నట్లు ప్రకటించాడు. ఇటీవల పూణెలో కేతన్ అగర్వాల్ హత్య చుట్టూ సోషల్ మీడియాలో పెద్ద చర్చ సాగుతోంది. ఓ నెటిజన్ రాహుల్‌ను ట్యాగ్ చేస్తూ మహిళల సమస్యలపై సినిమా తీసినట్లే పురుషులపై జరుగుతున్న అన్యాయాలపై కూడా తీస్తారా? అని ప్రశ్నించాడు. దీనికి స్పందించిన రాహుల్ సమాజంలో ఇప్పటికీ పితృస్వామ్య భావజాలం బలంగానే ఉందని అభిప్రాయపడ్డాడు. ఆ వ్యాఖ్యల తర్వాత సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు మొదలయ్యాయి. కొందరు వ్యక్తిగతంగా దూషించడమే కాకుండా, ఆయన కుటుంబాన్ని కూడా లక్ష్యంగా చేసుకున్నారు. తన చిన్న పిల్లలను కూడా చంపేస్తామంటూ బెదిరిస్తామనడం తీవ్రంగా కలిచివేసిందని రాహుల్ వెల్లడించాడు. ఈ ఘటన తర్వాత 'ఎక్స్'ను వదిలేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పాడు. నిజానికి చాలాకాలంగా ఆ వేదిక నుంచి బయటకు రావాలనుకున్నానని, కానీ క్రికెట్‌తో పాటు ఇతర క్రీడా వార్తల కోసం కొనసాగానని వివరించాడు. బ్రెజిల్, జపాన్ ఫుట్‌బాల్ మ్యాచ్ చూస్తున్న సమయంలో 'ఎక్స్' తెరిచానని రాహుల్ తెలిపారు. పొరపాటున నోటిఫికేషన్లు చూసిన తర్వాత



పరిస్థితి పూర్తిగా మారిపోయిందని వాపోయాడు. అక్కడ కనిపించిన వ్యాఖ్యలు తనలో తీవ్ర కోపం, ఆవేదన కలిగించాయని చెప్పాడు. ఆ వ్యాఖ్యలు చదివిన తర్వాత తాను మారిపోయిన తీరు తనకే నచ్చలేదన్నాడు. ఏ సోషల్ మీడియా వేదికకూ తన మనసుపై అంత ప్రభావం చూపే అవకాశం ఇవ్వకూడదని భావించానన్నాడు.

# పవన్ కల్యాణ్ సినిమాలో ఛాన్స్ కొట్టేసిన పూజా హెగ్డే..?



బుట్టబొమ్మ పూజా హెగ్డేకి కొంత కాలంగా అవకాశాలు తగ్గిన సంగతి తెలిసిందే. తాజాగా పూజా హెగ్డే బంపర్ ఆఫర్ కొట్టేసినట్టు ఫిలిం నగర్ టాక్. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సరసన ఛాన్స్ కొట్టేసినట్టు వార్తలు వస్తున్నాయి. పవన్, దర్శకుడు సుజిత్ కాంబినేషన్లో వచ్చిన 'ఓజీ' సినిమా సూపర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఇప్పుడు 'ఓజీ 2' తెరకెక్కబోతోంది. ఈ సినిమాలో పూజా హెగ్డేను తీసుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైతే పూజ లక్కీ ఛాన్స్ కొట్టేసినట్టే. గతంలోనే పవన్, పూజా హెగ్డే కాంబినేషన్ సెట్ అవ్వాల్సింది కానీ... కానీ, డేట్స్ సమస్య కారణంగా ఆగిపోయింది. హరీశ్ శంకర్ 'ఉస్తాద్ భగత్ సింగ్', క్రిష్ జాగర్లమూడి ప్రాజెక్ట్‌లలో మొదట పూజా పేరు వినపడినా వర్కవుట్ అవ్వలేదు. ఒకవేళ ఇప్పుడు 'ఓజీ 2' వార్త నిజమైతే... వరుస ఫెయిల్యూర్స్‌తో సైలెంట్ అయిన పూజా హెగ్డేకు, ఈ మెగా ప్రాజెక్ట్ ఒక స్ట్రాంగ్ కమ్‌బ్యాక్ లా మారబోతోంది.







